JAYABHERIDAILY.COM

తెలుగు దినపత్రిక

ప్రభాత
# జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి । శుక్రవారం 10-10-2025
Medchal - Malkajgiri । Friday 10-10-2025

jayabherinews

సంపుటి : 02 । సంచిక : 134 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 134 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me

jayabheripaper@gmail.com



## భారత్, బ్రిటన్ కొత్త ఒప్పందం



జయభేరి, ముంబై, అక్టోబరు 9:

బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ భారత్‌లో సందర్శిస్తున్నారు. అమెరికా సుంకాల కారణంగా ఆర్థిక వ్యవస్థ గురించి ఆందోళనలు కొనసాగుతున్న సమయంలో ఈ పర్యటన చాలా ముఖ్యమైనది. ఈ పర్యటన రెండు దేశాల మధ్య బలమైన వాణిజ్య ఒప్పందానికి దారితీస్తుందని భావిస్తున్నారు.ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాపార నాయకులను ఉద్దేశించి స్టార్మర్ మాట్లాడుతూ, భారతదేశం, యుకె మధ్య వాణిజ్య భాగస్వామ్యం చాలా కీలకమని పేర్కొన్నారు. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య 25.5 బిలియన్ పౌండ్ల విలువైన వాణిజ్యాన్ని ఉత్పత్తి చేస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు బ్రిటన్‌కు ఇదే అతిపెద్ద వాణిజ్య మిషన్ అని ఆయన పేర్కొన్నారు.

...మిగతాది 2 లో

## డీఎస్సీ అభ్యర్థులకు గుడ్‌న్యూస్


- నోటిఫికేషన్ డేట్ వచ్చేసింది..



జయభేరి, విజయవాడ, అక్టోబరు 9 :

రాష్ట్రంలోని డీఎస్సీ అభ్యర్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వచ్చే ఏడాది జనవరి లో డీఎస్సీ పరీక్షలకు నోటిఫికేషన్ రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదల చేసిన మూడు నెలలకే అంటే మార్చిలోనే డీఎస్సీ పరీక్ష కూడా నిర్వహిస్తామని విద్యాశాఖపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇందులో భాగంగానే ఈ వచ్చే నెల మూడో వారంలో టెట్ పరీక్ష కూడా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపింది. అంతేకాకుండా ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌లో టెట్, డీఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కావాలని.. కొత్త డీఎస్సీ నిర్వహణ తర్వాత వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరేలా ప్రణాళిక అమలు చేస్తామన్నారు. 2026 జనవరి లో నోటిఫికేషన్, మార్చిలో డీఎస్సీ, స్పెషల్ డీఎస్సీ నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలపై లక్ష్యసాధనకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, బేస్ లైన్ టెస్ట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 78మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను మెరుగైన విద్యాప్రమాణాలపై అధ్యయనానికి సింగపూర్ పర్యటనకు పంపించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించినట్టు పేర్కొన్నారు.

## కోల్డ్ రిలీఫ్ ఎండీ అరెస్ట్



జయభేరి, చెన్నై, అక్టోబరు 9:

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌డ్‌రిఫ్ దగ్గు సిరప్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్‌లో మూత్రపిండాల వైఫల్యం కారణంగా 20 మంది మరణించిన కేసులో ప్రధాన చర్యలు తీసుకున్నారు. మధ్య ప్రదేశ్ ప్రత్యేక దర్యాప్తు బృందం (SIT) విషపూరిత దగ్గు సిరప్ "కోల్‌డ్‌రిఫ్" తయారు చేసిన శ్రీసాన్ ఫార్మా కంపెనీ యజమాని రంగనాథన్ గోవిందన్‌ను అరెస్టు చేసింది. బుధవారం రాత్రి అతన్ని పట్టుకున్నారు. అయితే అతనిపై పోలీసులు 20,000 రూపాయల రివార్డును ప్రకటించిన సంగతి తెలిసిందే.. నిజాని రంగనాథన్ గోవిందన్ చెన్నైలోని తన ఇంటికి, తమిళనాడులోని కాంచీపురంలోని తన ఫ్యాక్టరీకి తాళం వేసి తన భార్యతో కలిసి పరారీలో ఉన్నాడు.

...మిగతాది 2 లో

## పాపం చిన్నారులు

...మిగతాది 2 లో



# జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే

- లోకల్ ఎన్నికలపై ప్రభావం
- రాష్ట్ర ప్రభుత్వాన్ని నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది
- ఏకాభిప్రాయం వచ్చిందన్న ప్రభుత్వం

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 9 :

తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో గట్టి షాక్ తగిలింది. రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించింది. ఈ జీవో ఆధారంగా స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడంతో ఎన్నికల ప్రక్రియ కొనసాగించడం అసాధ్యంగా మారింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. తరువాత రిప్లైలు దాఖలు చేసేందుకు పిటీషనర్లకు 2 వారాల సమయం ఇచ్చింది ధర్మాసనం. పంచాయతీ రాజ్ చట్టంలో 285 ఏ సెక్షన్‌ను సవరించే బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపి ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం దానిని అధికారికంగా నోటిఫై చేసి, 42% బీసీ కోటాను అమలు చేసి ఉండేది. ప్రస్తుతం బిల్లు గవర్నర్ దగ్గర ఆమోదానికి ఉంది, కానీ ఆమోదం లేకున్నా ప్రభుత్వం గో (గవర్నమెంట్ ఆర్డర్) నెం. 9 ద్వారా కోటాను ప్రకటించింది. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం, గవర్నర్‌కు బిల్లు అందిన తేదీ నుంచి 1 నెల (కొన్ని సందర్భాల్లో 3 నెలలు) గడువులో ఆమోదం ఇవ్వకపోతే, అది స్వయంచాలకంగా చట్టంగా (డీమ్డ్ పాస్డ్) పరిగణించాలి. తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9 అమలుపై కోర్టు మధ్యంతర స్థాయిలో స్టే విధించింది. జీవో అమలు ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లు వేసిన తర్వాత.. అభ్యంతరాల దాఖలుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు ఇచ్చింది. చివరగా.. బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్ విచారణను కోర్టు 6 వారాలకు వాయిదా వేసింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో బుధవారం, గురువారం సుదీర్ఘ వాదనలు జరిగాయి. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీసీ కులగణనకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని, స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని అన్నారు. ఇంటింటికెళ్లి సర్వే చేశారని, ఎవరూ అభ్యంతరం

...మిగతాది 2 లో

### తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురు

బీసీలకు 42% రిజర్వేషన్లను జీవో నెంబర్ 9లో ప్రభుత్వం ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ జీవో నెంబర్ 9పై స్టే హైకోర్టు విధించింది. ఈ జీవో ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ప్రభుత్వం ఇచ్చింది. హైకోర్టు ఆదేశం పై కౌంటర్ దాఖలు చేయడానికి ప్రభుత్వానికి 4 వారాలు సమయం ఇచ్చింది. కోర్టు ఆర్డర్ కాపీ వచ్చాక స్థానిక సంస్థల ఎన్నికలపై ఈసీ నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ బీసీ కులగణనకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని, స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని అన్నారు. ఇంటింటికెళ్లి సర్వే చేశారని, ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో బీసీ జనాభా 57.6శాతం ఉన్నట్లు తేలిందన్న ఆయన.. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు కోర్టుకు వివరించారు. మరో న్యాయవాది రవివర్మ తన వాదనలు వినిపిస్తూ రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాబాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్ గానే ఉందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.



## బస్సెక్కిన కేటీఆర్, హరీష్
## ప్రభుత్వానికి అల్టిమేటం

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 9 :

తెలంగాణలో ఆర్టీసీ ఛార్జీల పెంపును బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుపట్టింది. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పేరుతో కుటుంబంపై పెను భారం మోపుతున్నారని, ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే కుట్ర జరుగుతోందని నేతలు ఆరోపించారు. ఛార్జీల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు బస్ భవన్ ముట్టడికి యత్నించారు. అయితే కీలక నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అయినప్పటికీ కేటీఆర్, హరీష్, సహా కొద్ది మంది నేతలు ఆర్టీసీ బస్‌లలో ప్రయాణించి బస్‌భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎండీని కలిసి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ మార్గం నుంచి , మాజీ మంత్రి హరీష్‌రావు మెహదీపట్నం నుంచి , పద్మారావుగౌడ్ ఇంకో పక్క నుంచి బస్‌లు ఎక్కి బస్ భవన్‌కు చేరుకున్నారు. ఆయా ప్రాంతాల నుంచి టికెట్ తీసుకున్న నేతలు ప్రభుత్వం తీసుకున్న ఛార్జీల పెంపు నిర్ణయంతో ఒక్కో కుటుంబంపై నెలకు వెయ్యి రూపాయల వరకు భారం పడుతుందని అన్నారు. మహిళలకు ఉచితం అంటూనే మిగతా వారి నుంచి భారీగా వసూలు చేస్తున్నారని అన్నారు. ఇది సరి కాదని ఆర్టీసీ నష్టాల్లో ఉంటే కచ్చితంగా దానికి

...మిగతాది 2 లో

## తెలంగాణలో స్థానిక సంస్థల
## ఎన్నికలకు బ్రేక్




- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే.. స్పందించిన తెలంగాణ ఎన్నికల సంఘం..
- ఉత్తర్వులపై స్పందించిన ఎలక్షన్ కమిషన్
- ఎన్నికల సంఘం నిర్ణయం..
- నోటిఫికేషన్ రద్దు చేస్తూ ఈసీ గెజిట్
- ఆశావహుల్లో తీవ్ర నిరాశ..

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడంతో.. రాష్ట్ర ఎన్నికల సంఘం (SEC) దీనిపై అధికారికంగా స్పందించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 9, ఎన్నికల నోటిఫికేషన్‌పై ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను తాము పాటిస్తామని ఎస్ఈసీ ప్రకటించింది. తదుపరి విచారణ ఆరు వారాలకు వాయిదా పడటంతో.. అంతవరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండదని విశ్లేషకులు చెబుతున్నారు.

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే

వ్యక్తం చేయలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో బీసీ జనాభా 57.6శాతం ఉన్నట్లు తేలిందన్న ఆయన.. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు కోర్టుకు వివరించారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే.. అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు.మరో న్యాయవాది రవివర్మ తెలంగాణ ప్రభుత్వం తరపున తన వాదనలు వినిపిస్తూ.. రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఇలాంటి పద్ధతి అమలులో ఉందని, తెలంగాణలో కూడా ఇది వర్తిస్తుందని ఏజీ వాదించారు. ఈ బిల్లు ఇంకా ఆ కాలపరిమితి లోపల ఉంది కాబట్టి, ఆమోదం లేకున్నా చట్టబద్ధమేన్నారు. సర్వేలో 57.6 శాతం బీసీ జనాభా ఉందని తేలిందని హైకోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. బీసీ జనగణన శాస్త్రీయంగా నిర్వహించాం. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు. బీసీ జనగణన చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ కూడా బీసీ జనగణన చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. బీసీల సంఖ్యపై పిటిషన్లకు అభ్యంతరం లేనప్పుడు.. వారికి రిపోర్టు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గవర్నర్ గడువు ముగిసిన తర్వాత బిల్లు చట్టంగా మారితే, ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అవసరం లేదు. ఇది స్వయంచాలకంగా అమలులోకి వస్తుంది. ప్రభుత్వం ఇప్పటికే బీసీ కమిషన్ సిఫార్సులు, కుల సర్వే డేటా (56.36% బీసీలు) ఆధారంగా గో ప్రకటించింది, ఇది ట్రిపుల్ టెస్ట్ (సైంటిఫిక్ డేటా, కమిషన్ సిఫార్సు, పబ్లిక్ కన్సల్టేషన్) పాటించిందని ఏజీ స్పష్టం చేశారు. ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది రవి వర్మ కూడా వాదనలు వినిపించారు. అగ్రకులాలు ఉన్నది కేవలం 15 శాతం మాత్రమే.. వాళ్ళకేంటి నష్టమని ప్రశ్నించారు. ఇంకా 33 శాతం మిగిలే ఉంటుంది.. వాళ్లకు ఏ విధంగా నష్టం లేదన్నారు. 15 శాతం ఉన్నవాళ్ళు ఎలా రిజర్వేషన్లు అడ్డుకుంటారని ప్రశ్నించారు. రిజర్వేషన్లపై యాభై శాతం నియంత్రణ రాజ్యాంగంలో ఎక్కడా పేర్కొనలేదని.. ఎమ్మార్ బాలాజీ vs స్టేట్ ఆఫ్ మైసూర్ కేసును ధర్మాసనం ముందు ఉంచారు. జీవోపై స్టే రావడం వల్ల ఆ జీవో ఆధారంగా ఇచ్చిన ఎన్నిక నోటిఫికేషన్ చెల్లదు కాబట్టి.. ఎన్నికల నిర్వహణ పై.. ఎస్ఈసీ ఓ నిర్ణయం తీసుకోనుంది.

రిజర్వేషన్ల పెంపు బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో సుదీర్ఘ కాలంగా ఉంది కాబట్టి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఆమోదం పొందినట్లేనని అడ్వకేట్ జనరల్ తెలంగాణ హైకోర్టులో వాదించారు. బీసీ రిజర్వేషన్ల జీవోపై దాఖలైన పిటిషన్ లపై మరోసారి హైకోర్టులో విచారణ ప్రారంభమయింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏజీ వాదనలు కొనసాగించారు. ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించారని.. ఒక్క పార్టీ కూడా వ్యతిరేకత వ్యక్తం చేయలేదన్నారు. ఆరు నెలల పాటు గవర్నర్ లేదా రాష్ట్రపతి వద్ద బిల్లులు పెండింగ్ లో ఉంటే ఆమోదించినట్లేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. సర్వేలో 57.6 శాతం బీసీ జనాభా ఉందని తేలిందని హైకోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. బీసీ జనగణన శాస్త్రీయంగా నిర్వహించాం. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు. బీసీ జనగణన చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ కూడా బీసీ జనగణన చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. బీసీల సంఖ్యపై పిటిషన్లకు అభ్యంతరం లేనప్పుడ .. వారికి రిపోర్టు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. పంచాయతీ రాజ్ చట్టంలో 285ఏ సెక్షన్‌ను సవరించే బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపి ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం దానిని అధికారికంగా నోటిఫై చేసి, 42% బీసీ కోటాను అమలు చేసి ఉండేది. ప్రస్తుతం బిల్లు గవర్నర్ దగ్గర ఆమోదానికి ఉంది, కానీ ఆమోదం లేకున్నా ప్రభుత్వం గో (గవర్నమెంట్ ఆర్డర్) నెం. 9 ద్వారా కోటాను ప్రకటించింది. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం, గవర్నర్‌కు బిల్లు అందిన తేదీ నుంచి 1 నెల (కొన్ని సందర్భాల్లో 3 నెలలు) గడువులో ఆమోదం ఇవ్వకపోతే, అది స్వయంచాలకంగా చట్టంగా (డీమ్డ్ పాస్డ్) పరిగణించాలి. తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఇలాంటి పద్ధతి అమలులో ఉందని, తెలంగాణలో కూడా ఇది వర్తిస్తుందని ఏజీ వాదించారు. ఈ బిల్లు ఇంకా ఆ కాలపరిమితి లోపల ఉంది కాబట్టి, ఆమోదం లేకున్నా చట్టబద్ధమేన్నారు. గవర్నర్ గడువు ముగిసిన తర్వాత బిల్లు చట్టంగా మారితే, ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అవసరం లేదు. ఇది స్వయంచాలకంగా అమలులోకి వస్తుంది. ప్రభుత్వం ఇప్పటికే బీసీ కమిషన్ సిఫార్సులు, కుల సర్వే డేటా (56.36% బీసీలు) ఆధారంగా గో ప్రకటించింది, ఇది ట్రిపుల్ టెస్ట్ (సైంటిఫిక్ డేటా, కమిషన్ సిఫార్సు, పబ్లిక్ కన్సల్టేషన్) పాటించిందని ఏజీ స్పష్టం చేశారు. బుధవారం జరిగిన సుదీర్ఘ వాదనల అనంతరం.. ఎలాంటి స్టే ఇవ్వకపోవడంతో నోటిఫికేషన్ గురువారం జారీ అయింది. తొలి విడత పరిషత్ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయింది. కోర్టు విచారణ ముగిసిన తర్వాత ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తుందన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్

దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో.. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) దీనిపై అధికారికంగా స్పందించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 9 అమలుపై, ఈ రోజు విడుదలైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను తాము పాటిస్తామని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘం కార్యదర్శి గురువారం ప్రెస్ నోట్ విడుదల చేశారు.

ఎన్నికల సంఘం నిర్ణయం..

తెలంగాణ హైకోర్టు నుంచి ఆర్డర్ కాపీ అందిన వెంటనే రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. హైకోర్టు ఈ అంశంపై తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. దీంతో.. ఆ గడువు ముగిసే వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండబోదని. సడలింపు లభించినట్టేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఎన్నికల కోడ్ అమలులో లేకపోవడం వల్ల ప్రభుత్వ కార్యకలాపాలు, అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాల అమలుపై ఉన్న నియంత్రణలు తాత్కాలికంగా తొలగిపోతాయి. ఈ వాయిదా కాలంలో రాజకీయ పార్టీలు కూడా తమ ప్రచార వ్యూహాలను తిరిగి సమీక్షించుకోవడానికి, అభ్యర్థుల ఎంపిక విషయంలో పునరాలోచన చేయడానికి అవకాశం లభించింది.

ఆశావహుల్లో తీవ్ర నిరాశ..

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి.. ముఖ్యంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల నుంచి పోటీ చేయాలని ఆశించిన వేలాది మంది నాయకులు, కార్యకర్తలు ఈ తీర్పుతో తీవ్ర నిరుత్సాహానికి లోనయ్యారు. గురువారం ఉదయం మొదటి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. నామినేషన్లు దాఖలు చేయడానికి అంతా సిద్ధమై ఉన్న ఆశావహులు ఈ కోర్టు స్టే తో షాక్‌కు గురయ్యారు. జిల్లాలలోని ఆయా పార్టీ కార్యాలయాల వద్ద నోటిఫికేషన్ సందడి కారణంగా నాయకులు.. మద్దతుదారులతో కోలాహలం నెలకొంది. అయితే.. హైకోర్టు తీర్పు వెలువడగానే ఆ సందడి ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారిపోయింది. అభ్యర్థిత్వం ఖరారైన తమ పార్టీ నాయకులతో మాట్లాడి నామినేషన్ పత్రాలు సమర్పించాలని ఆసక్తిగా ఎదురుచూసిన వారంతా ఈ పరిణామంతో తమ తమ నివాసాలకు వెనుదిరగాల్సి వచ్చింది. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం తదుపరి ఎలాంటి న్యాయ పోరాటం చేస్తుందోననే ఉత్కంఠ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో నెలకొంది.

## భారత్, బ్రిటన్ కొత్త ఒప్పందం

జులైలో భారతదేశంతో ఒక ప్రధాన వాణిజ్య ఒప్పందం కుదిరిందని, వస్త్రాలు, విస్కీ, కార్లపై సుంకాలను గణనీయంగా తగ్గించిందని బ్రిటిష్ ప్రధానమంత్రి గుర్తించారు. కీర్ స్టార్మర్ పర్యటన కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. భారతదేశం UK మధ్య ఈ ఒప్పందం పూర్తి వాణిజ్య విలువ అంతటా సున్నా సుంకాలను అమలు చేస్తుంది, భారతీయ వ్యాపారాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది, వారు తమ ఉత్పత్తులను బ్రిటిష్ మార్కెట్‌లో మరింత సులభంగా, లాభదాయకంగా విక్రయించడానికి వీలు కల్పిస్తుంది. రెండు దేశాల మధ్య ఈ వాణిజ్య ఒప్పందం వస్త్ర, పాదరక్షలు, క్రీడా వస్తువులు, ఇంజనీరింగ్ రంగాల్లో ఉపాధిని పెంచుతుందని భావిస్తున్నారు. దీని వలన వేల మందికి కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ చర్య రెండు దేశాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తుంది.ప్రధాన మంత్రి మోదీ కీర్ స్టార్మర్‌కు హృదయపూర్వక స్వాగతం పలికారు. బలమైన, మరింత సంపన్నమైన భవిష్యత్తు కోసం పనిచేయడానికి రెండు దేశాల నిబద్ధతకు ఈ పర్యటన నిదర్శనమని ప్రధాని తన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. బ్రిటిష్ ప్రధాని ముంబైలోని అంధేరిలోని యష్ రాజ్ ఫిల్మ్స్ స్టూడియోను కూడా సందర్శించారు. ఆ తర్వాత ఆయన ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ నిర్వహించిన దక్షిణ ముంబైలోని కూపరేజ్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో జరిగిన ఫుట్‌బాల్ ప్రదర్శనకు హాజరయ్యారు.

# పాపం చిన్నారులు

**చూస్తూ చూస్తూ విషాన్ని ఎవరూ తాగరు. ఎదుటివారు తాగాలని కూడా కోరుకోరు. కానీ మన ప్రభుత్వాలు అలా చూస్తూ ఇక ఉండిపోయాయి. సిరప్ రూపంలో ఉన్న విషం తాగుతుంటే నిశ్శబ్దాన్ని నటించాయి. ఫలితంగా చాలా మంది పిల్లల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ వ్యవహారంలో ప్రభుత్వానిది సింహభాగం తప్పంటే.. తయారుచేసిన కంపెనీ, రాసిన వైద్యులు ఈ దారుణంలో పాలుపంచుకున్నారుప్రస్తామన దేశ వ్యాప్తంగా ఇప్పుడు కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఈ సిరప్ తాగి మన దేశ వ్యాప్తంగా 15 మంది చిన్నారులు బలయ్యారు. వీరంతా కూడా ఐదు సంవత్సరాలలోపు వారే.**




కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లో ప్రమాదకరమైన రసాయనాలు ఉన్నాయి. వాస్తవానికి దగ్గు మందులు రసాయనాలు కలపడం నిషేధం. కానీ ఆ కంపెనీ ఆ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కింది. అంతేకాదు అడ్డగోలుగా కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లు విక్రయించింది. వైద్యులకు తాయిలాలు ఎర వేసి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను పిల్లలు తాగేలా చేసింది.మొదట్లో కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ తాగిన పిల్లలు బాగానే ఉన్నారు. ఆ తర్వాత అందులో ఉన్న రసాయనాలు వారి శరీరాల మీద ప్రభావం చూపించడం మొదలుపెట్టాయి. దగ్గు తగ్గడం మాట అటు వంచితే.. చివరికి వారి ప్రాణాలు పోయాయి. 2022లో మన దేశం నుంచి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గాంబియా దేశానికి ఎగుమతి అయ్యాయి. అక్కడ దాదాపు డజన్ మంది పిల్లలు చనిపోయారు. అయినప్పటికీ ఆ దారుణం నుంచి మన దేశం పాఠాలు నేర్చుకోలేదు. దీనికి తోడు ఔషధాల తయారీలో వ్యవస్థాపరమైన లోపాలు ప్రజల ప్రాణాలను ఎలా తీస్తున్నాయో ఈ ఉదంతం బయటపెట్టింది. దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ నిర్వహించాలని సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ విషయంలో అడుగడుగున ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ కంపెనీకి విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చింది. అధికారులు కూడా తనిఖీలు నిర్వహించడం విఫలమయ్యారు.

కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను తమిళనాడు రాష్ట్రానికి చెందిన శ్రీ సన్ అనే కంపెనీ తయారు చేసింది. ఈ కంపెనీ నిబంధనలు పాటించకపోగా.. ప్రమాదకర రసాయనాలను కలిపింది. వీటివల్ల చిన్నారుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ రసాయనాల వల్ల చిన్నారులు మెల్లిమెల్లిగా మరణానికి దగ్గరయ్యారు. పిల్లల ప్రాణాలు పోవడంలో అధికారులు, ప్రభుత్వం, శ్రీ సన్, వైద్యులు అందరూ భాగస్వాములేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఆ కంపెనీ పై చర్యలు తీసుకొని.. చనిపోయిన పిల్లల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయికలుషితమైన కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ కారణంగా సుమారు 20 మంది పిల్లలు మరణించిన తరువాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఔషధ ఉత్పత్తుల కోసం కఠినమైన పరీక్షా ప్రోటోకాల్‌లను అమలు చేయాలని సూచించింది. ముడి పదార్థాలు, తుది ఉత్పత్తులు రెండింటినీ క్షుణ్ణంగా బ్యాచ్ పరీక్ష చేయడం, డ్రగ్స్ నిబంధనల ప్రకారం భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటం, ఆమోదించబడిన విక్రేతల నుండి ప్రత్యేకంగా పదార్థాలను సోర్సింగ్ చేయడం అత్యవసరమని రెగ్యులేటర్ పేర్కొంది.చింద్వారా జిల్లాలో బాధిత పిల్లలు తీసుకున్న కోల్డ్రిఫ్ సిరప్‌లో ప్రమాదకరమైన స్థాయిలో డైథిలిన్ గ్లైకాల్ ఉందని, దాదాపు 500 రెట్లు ఎక్కువగా ఉందని దర్యాప్తులో తేలింది. మూత్రపిండాల వైఫల్యానికి కారణమయ్యే ఈ విషం కనీసం ఆరుగురు పిల్లలను తీవ్ర అనారోగ్యానికి గురిచేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఇవ్వడానికి అనుమతి లేనప్పటికీ, సిరప్ పెద్ద స్థాయిలో విక్రయించారు.పిల్లల మరణాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇద్దరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను, ఒక డిప్యూటీ డైరెక్టర్‌ను సస్పెండ్ చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించారనే అభియోగంతో రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ను బదిలీ చేసింది.

ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు. తమిళనాడుకు చెందిన దగ్గు సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు. అదనంగా చింద్వారా పిల్లల వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోని అరెస్టు చేయబడ్డాడు, అతని కుటుంబ క్లినిక్‌ను సీల్ చేశారు. అయితే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అతన్ని సమర్థించింది, మూల కారణం ఔషధ కంపెనీ లోపాలు, ఔషధ పర్యవేక్షణలో వ్యవస్థాగత బలహీనతలు అని పేర్కొంది.డ్రగ్స్ రూల్స్‌లోని 74(c), 78(c)(ii) నిబంధనలను ప్రస్తావిస్తూ.. తనిఖీ సమయంలో ప్రతి బ్యాచ్ ఔషధాన్ని పర్యవేక్షించడం, తయారీదారులు వివరణాత్మక పరీక్ష రికార్డులను నిర్వహించేలా చూసుకోవడం రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ల బాధ్యత అని డైరెక్టరేట్ గుర్తు చేసింది. విడుదల ముందు పరీక్ష లేకుండా ఏ బ్యాచ్ మార్కెట్‌లోకి ప్రవేశించకుండా చూసుకోవాలి అని కమ్యూనికేషన్ పేర్కొంది, మెటీరియల్ సమగ్రతను నిర్ధారించడానికి కొనసాగుతున్న తనిఖీలు, విక్రేత ధృవీకరణ అవసరమని తెలిపింది.

## బస్సెక్కిన కేటీఆర్, హరీష్

ప్రభుత్వమే బాధ్యత వహించాలని అభిప్రాయపడ్డారు. దీనికి ప్రజలపై భారం వేయడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి బస్ భవన వద్దకు బీఆర్ఎస్ నేతలు చేరుకోవడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ఆర్టీసీ కార్యాలయంలోకి వెళ్లేందుకు నేతలు యత్నించారు. అప్పటికే పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని నియంత్రించారు. నేతలతో అధికారులు చర్చించి కేవం నలుగురిని మాత్రమే ఎండీతో సమావేశమయ్యేందుకు అంగీకరించారు. దీనికి బీఆర్ఎస్‌నేతలు కూడా ఓకే చెప్పారు. పోలీసుల సూచన మేరకు కేటీఆర్, హరీష్‌రావు, పద్మారావు గౌడ్ ఎండీని కలిశారు. ఆర్టీసీ ఛార్జీల పెంపు, ప్రైవేటీకరణ ఆరోపణలు, ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన బకాయిలు ఇతర సమస్యలపై చర్చించారు. బస్‌భవన్‌లో ఆర్టీసీ ఎండీకి వినతి పత్రం ఇచ్చిన తర్వాత బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లారు. ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీని కోసం ఎంత దూరమైన వెళ్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే ఐదారు సార్లు బస్ ఛార్జీలు పెంచారని మండిపడ్డారు. ఓవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ప్రజలపై భారాన్ని మోపుతున్నారని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ స్థలాలను అమ్మకానికి పెడుతున్నారని మండిపడ్డారు. కొన్నింటిని తాకట్టు పెట్టి ప్రభుత్వాన్ని నడుపుతున్నారని అన్నారు. అన్ని విధాలుగా ఆర్టీసి పూర్తిగా నాశనం చేసి ప్రైవేటుపరం చేయాలని ప్లాన్ చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ ఆస్తులు తాకట్టు పెడుతున్న ప్రభుత్వం కార్మికులకి కూడా మంచి చేయడం లేదన్నారు బీఆర్ఎస్ నేతలు. వారికి రావాల్సిన బకాయిలను ఇంత వరకు ఇవ్వలేదన్నారు. మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీకి ఇవ్వాల్సిన బకాయిలు కూడా చెల్లించడం లేదని మండిపడ్డారు. అటు ప్రజలు, ఇటు కార్మికులను కలుపుకొని వెళ్లి ఉద్యమిస్తామని వార్నింగ్ ఇచ్చారు.

## కోల్డ్ రిలీఫ్ ఎండీ అరెస్ట్

నివేదికల ప్రకారం కోల్‌డ్‌రిఫ్ అనే విషపూరిత దగ్గు సిరప్ తాగి 20 మంది పిల్లలు మరణించిన తరువాత చింద్వారాలోని పరాసియా పోలీస్ స్టేషన్‌లో అక్టోబర్ 5న ఫార్మాస్యూటికల్ కంపెనీ శ్రీసాన్ ఫార్మా డైరెక్టర్లు, పిల్లల వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోని, ఇతర బాధ్యతాయుతమైన వ్యక్తులపై BNS సెక్షన్లు 105, 276లతో పాటు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940లోని సెక్షన్ 27a కింద కేసు నమోదు చేయబడింది.పోలీసులు శిశువైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోనిని అరెస్టు చేశారు. అయితే ఇంకా మిగిలిన మందిని అరెస్టు చేయాల్సి ఉంది. ఔషధ కంపెనీ యజమానులను అరెస్టు చేయడానికి చింద్వారా ఎస్పీ అజయ్ పాండే 12 మంది సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు.పోలీసు వర్గాల సమాచారం ప్రకారం సిట్ బృందం రంగనాథన్‌ను చెన్నై నుంచి భోపాల్‌కు తీసుకువెళ్తోంది. అక్కడ దగ్గు సిరప్ తయారీ, ముడి పదార్థాల సరఫరా, పంపిణీ నెట్‌వర్క్ , లైసెన్సింగ్‌కు సంబంధించిన అవకతవకలపై ఆయనను ప్రశ్నించనున్నారు. సిరప్‌లో ప్రాణాంతక రసాయనం ఎలా కలిసింది. కంపెనీ నాణ్యత తనిఖీ విధానాలు ఎందుకు అంత తప్పుగా ఉన్నాయో తెలుసుకోవడానికి దర్యాప్తు సంస్థలు పనిచేస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో కోల్‌డ్‌రిఫ్ అనే దగ్గు సిరప్ తాగి ఇరవై మంది పిల్లలు మరణించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహాన్ని, భయాందోళనలను రేకెత్తించింది. ఆరోగ్య శాఖ వెంటనే ఆ మందు అమ్మకాలను నిషేధించింది, కంపెనీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించింది. ఈ సంఘటన రాష్ట్రంలో ఔషధాల భద్రతా ప్రమాణాల గురించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది.రంగనాథన్ అరెస్టు నుంచి తప్పించుకుంటూ అనేక వారాలుగా పరారీలో ఉన్నాడు. పోలీసులు అతనిపై బహుమతి ప్రకటించారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని అనేక ప్రాంతాలలో తమ శోధనను ముమ్మరం చేశారు. ఈ విషయంలో ఏర్పడిన ప్రత్యేక దర్యాప్తు బృందం ఎలక్ట్రానిక్ నిఘా , స్థానిక వనరులను ఉపయోగించి నిందితుడిని గుర్తించి చెన్నైలోని ఒక అపార్ట్‌మెంట్‌లో అరెస్టు చేసింది.

## ఉప్పల్ మియపూర్ వర్క్ షాప్స్ అమ్మకానికి పెట్టారు

- బస్ స్టాండ్ లు కూదవబెట్టి 1500 కోట్లు తెచ్చారు
- మాజీ మంత్రి హరీష్ రావు



జయభేరి, హైదరాబాద్:

అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ టికెట్ ధరల పెంపుకు నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ 'చలో బస్ భవన్' కు పిలుపునిస్తే మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేయడం అత్యంత దుర్మార్గమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. ఇది అప్రజాస్వామికం, కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి ఇది నిదర్శనం. నాయకులను, కార్యకర్తల్ని ఎందుకు అరెస్టులు చేస్తున్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటే ఇదేనా? వెంటనే అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 20 నెలల్లో 5 సార్లు బస్ ఛార్జీలు పెంచారు. భార్యకు ఫ్రీ అని భర్తకు టికెట్ డబుల్ చేశారు. విద్యార్థులకు డబుల్ చేశారు. ఇప్పటికే జీవో 53, 54 లతో కొత్త వాహనాలపై లైఫ్ ట్యాక్స్ పెంచి ప్రజలపై భారం వేసిండు. పేద, మధ్య తరగతి ప్రజలను దొంగ దెబ్బ కొట్టిండు రేవంత్ రెడ్డని అన్నారు.

వాహన లైఫ్ టైం టాక్సులు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా ప్రజల రక్తం పీల్చుతున్నడు రేవంత్ రెడ్డి. మెట్రో రైలును ఆగం చేసిండు. కాంగ్రెస్ పాలనలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా లేదా? ఇది ఇందిరమ్మ రాజ్యమా? ఎమర్జెన్సీ పాలనా? ఇది ప్రజా పాలనా లేక ప్రజా పీడనా? రేవంత్ రెడ్డి ఏం చేసినా ఎవ్వరూ అడగొద్దు అన్నట్లు ఉంది. ప్రజాస్వామ్య పాలన అని రాక్షస పాలన సాగిస్తున్నడు. మాటల్లో రాజ్యాంగ రక్షణ, చేతల్లో రాజ్యాంగ భక్షణ? టికెట్ ధరల పెంపు పై బస్సులో ప్రయాణించి ఆర్టిసి ఎండిని కలిసి వినతిపత్రం ఇచ్చే అవకాశం ప్రజా ప్రతినిధులకు లేదా? తెలంగాణలో హక్కులను కాలరాస్తున్న రేవంత్ రెడ్డి దుష్ట పాలన రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు, గొంతెత్తితే దాడులు, ప్రజా ప్రతినిధుల హౌజ్ అరెస్టులు, మీడియా పై కఠిన ఆంక్షలు. ఇదేమి రాజ్యం రేవంత్ రెడ్డి..? ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశావు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నావు. మీ అణచివేతలకు, మీ నిర్బంధాలకు, మీ దాడులకు బిఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదు. ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరపున పోరాటం చేస్తూనే ఉంటం. అడ్డగోలుగా పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాం. కమిషన్లు దంచుడు కాదు, పేదల కోసం పని చెయ్యి. నిరసన రాజ్యాంగం ఇచ్చిన హక్కు. ఆర్ టి సి ధరలు పెంచితే మెట్రో ఎక్కుతారు అని రేవంత్ ఆలోచన. ఆర్ టి సి అమ్మాలని, ప్రైవేట్ పరం చేసే కుట్ర కాంగ్రెస్ చేస్తుంది. ఎలక్ట్రానిక్ బస్ ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోంది. ఉప్పల్ మియపూర్ వర్క్ షాప్స్ అమ్మకానికి పెట్టారు. బస్ స్టాండ్ లు కూదవబెట్టి 1500 కోట్లు తెచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడమేనా కాంగ్రెస్ పని. కార్గో ను అమ్మి ప్రైవేట్ చేయాలని చూస్తోంది. పేదల నడ్డి విరుస్తున్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం గూర్చి మాట్లాడుతారు..ఓ సారి రివ్యూ చెయ్యి.. రేవంత్ రెడ్డి రాజ్యాంగ భక్షణ జరుగుతుంది. ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి. ఆర్టీసీ ధరలు తగ్గించేవరకు బిఆర్ఎస్ ప్రజా ఉద్యమం చేస్తుందని అన్నారు.

# ఇంటింటికీ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డు పడింది

- కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తుంది
- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- షాద్ నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్ నగర్ లో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నేతలు

**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 09 :**



ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు పంపండి. హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్ నగర్ లో స్వయంగా ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా? అనే విషయాలను క్షేత్రస్థాయిలో తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ; వంద రోజుల్లో గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను మర్చిపోయిందని విమర్శించారు. ఉచిత బస్సు మినహా ఏ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని, పేద ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఎందరో చూస్తున్నారని అన్నారు. సాధారణ కుటుంబానికి సైతం కాంగ్రెస్ ప్రభుత్వం వేల రూపాయలు బాకీ పడిందని, కాంగ్రెస్ చేతిలో మోసపోయామని పేద ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ఇందులో భాగంగానే 4000 పింఛన్లు, రాయితీ సిలిండర్లు, గృహా జ్యోతి విద్యుత్తు, రైతు కూలీలకు 12,000, మహిళలకు 2500, విద్యార్థులు విద్యార్థినీలకు స్కూటీలు, రైతు భరోసా నిధులు, రైతు రుణమాఫీ, బతుకమ్మ చీరల పంపిణీ వంటి ఎన్నో పథకాలు అమలు చేయడం లేదని ప్రజలు బహిరంగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు. అంజయ్య యాదవ్ ముందే పలువురు మహిళలు, వృద్ధులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ తిట్ల దండకాన్ని వల్లించారు. మోసపోయి ఓటు వేశామని, మరోసారి ఓట్ల కోసం వస్తే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని బహిరంగంగానే మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెబితే ఉన్న ఇల్లును కులాకొట్టుకున్నామని, ఇప్పుడు ఎవరు పట్టించుకోవడంలేదని ఓ మహిళా వాపోయింది.

గృహ జ్యోతి ద్వారా జీరో బిల్లు రావడం లేదని, మా కుటుంబం అత్యంత పేదరికంలో ఉందని ఓ వృద్ధురాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. పండుగ పూట ఒక్క బతుకమ్మ చీర కూడా ఇవ్వలేదని, కేసీఆర్ ఉన్నప్పుడు నాలుగైదు రోజుల ముందే ఇంటింటికి చీరలు ఇచ్చిండని గుర్తు చేశారు. మా కూతురు పెళ్లి అయి ఆరు నెలలు గడిచిన ఇప్పటికీ తులం బంగారం ఊసే లేదని, మాకు బంగారం ఇస్తాడని నమ్మకమే లేదని ఓ మహిళ వాపోయింది.ప్రజల ఆవేదనను గ్రహించిన అంజయ్య యాదవ్ ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, మండల అధ్యక్షులు నటరాజ్, మాజీ కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, యుగంధర్, వెంకట్రాంరెడ్డి, కౌసల్య శంకర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా

- చంద్రపూరీ ఎక్స్టెన్షన్ రోడ్ పనుల కోసం కలెక్టర్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, కాప్రా :**

కాప్రా డివిజన్ పరిధిలోని చంద్రపురి ఎక్స్టెన్షన్ లో 24 లక్ష రూపాయల నిధులతో మంజూరు ఐన CC Road నీ ప్రభుత్వ స్థలం వుండడంతో MRO Road పనులు ఆపడం జరిగింది. వెంటనే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చోరువతో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌరది IAS గారిని కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తానని అధికారులు తొందరగా పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ అధ్యక్షులు సంతోష్ , నాగేశ్వర్ రావు, బద్రయ్య, రామకృష్ణ రెడ్డి, దామోదర్ , కాలనీ వాసులు మరియు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని పేద మధ్య తరగతి ప్రజల పక్షాన బస్ భవన్ లో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ బృందం. ఈ సందర్భంగా మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, బండారి లక్ష్మా రెడ్డి, కాలేరు వెంకటేష్ మరియు ఎమ్మెల్సీలు సురభి వాణి దేవి, దేశపతి శ్రీనివాస్ ఉన్నారు.

**జయభేరి, హైదరాబాద్**



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో..

- విజన్ కాలేజీ స్టూడెంట్ ఏ. నందిని
- జి. సింధుప్రియ సెలెక్ట్ కావడం సంతోషదాయకం
- పది నుంచి 12 వరకు మహబూబ బాద్ లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

**జయభేరి, ఉప్పల్ :**

తెలంగాణలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో హైదరాబాదులోనే విజన్ కాలేజీ విద్యార్థులు సెలెక్ట్ కావడం రాష్ట్రస్థాయిలో సంచలనం రేపుతోంది.. నిజానికి కబడ్డీ అనేది తెలంగాణలో అతి ప్రాముఖ్యమైన ఆటగా అభివర్ణించబడుతున్న ఈ రోజుల్లో ఎస్ జి ఎఫ్ యు అండర్ 19 సంవత్సరాల మహిళ విద్యార్థిని ఏ. నందిని అలాగే జి. సింధు ప్రియా 10 అక్టోబర్ నుండి 12 వరకు జరగబోయే మెహబూబ్ నగర్ లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో రంగారెడ్డి జిల్లా జట్టు తరఫున సెలెక్ట్ కావడం విజన్ కాలేజ్ యాజమాన్యానికి సంతోషం కలిగించిందని కాలేజీ ప్రిన్సిపాల్ దానయ్య మీడియా ప్రకటనలో తెలిపారు. విజన్ కాలేజీ పిఈటి సార్ కు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో మహిళ జట్టులో ఈ ఇద్దరు విద్యార్థినీలు సెలెక్ట్ కావడం విజన్ కాలేజీకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం చాలా సంతోషకరమని కాలేజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## సచివాలయంలో వ్యవసాయ శాఖపై సీఎం సమీక్ష



**జయభేరి, అమరావతి:**

గురువారం నాడు సచివాలయంలో వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సీఎం మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలను రీఓరియంటేషన్ చేసేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన రైతులకు సేవలందించేలా రైతు సేవా కేంద్రాలను తీర్చిదిద్దాలి. రైతులకు వివిధ రకాల ప్రభుత్వ సేవలు అందించే విషయంలో ఆర్ఎస్కేలే కీలక పాత్ర పోషించాలని అన్నారు.

మంచి పోషక విలువలు అందించటం ద్వారా భూసారం పెంచాలి... దాని ద్వారా ఉత్పాదకత పెంచాలి. 2026 ఖరీఫ్ సీజన్లో సేంద్రీయ సాగు చేసేలా, రసాయన ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన పెంచాలి. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణంతో పాటు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా జరిగే ప్రయోజనాలు రైతులకు వివరించాలి. ఎలాంటి మార్పులు జరగాలన్నా... క్షేత్రస్థాయిలో ఉండేవారికి పూర్తి స్థాయి అవగాహన ఉండేలా చూడాలి. భూసారం పెంచే పోషకాల విషయంలో లోపాలను సవరించి తదుపరి ప్రణాళికలు చేసుకోవాలని అన్నారు.

# త్వరలోనే వాస్తవాలను వెల్లడిస్తాం

- గురుకుల ప్రిన్సిపల్ ప్రీతి హామీ
- హర్షవర్ధన్‌ను పరామర్శించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్

**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 09 :**



రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని చటాన్‌పల్లి గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న విద్యార్థి అనారోగ్య ఘటన ఆందోళన కలిగిస్తోందని ఏఐఎస్ఎఫ్ఐ నేతలు అన్నారు. ఫినాయిల్ తాగి అస్వస్థతకు గురైన విద్యార్థి హర్షవర్ధన్ ప్రస్తుతం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలిసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ గురువారం ఆస్పత్రికి వెళ్లి విద్యార్థిని పరామర్శించారు. విద్యార్థి ఆరోగ్య స్థితిని వైద్యుల నుంచి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విద్యార్థి తల్లిదండ్రులను కలసి సంఘటనకు గల కారణాలను వివరంగా ఆరా తీశారు.తర్వాత చటాన్‌పల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన ఆకాష్ నాయక్ అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...గతంలో కూడా విద్యార్థుల భద్రతపై పలు ఫిర్యాదులు వచ్చినా సరైన చర్యలు చేపట్టలేదు. నేడు ఇలాంటి ఘటనలు జరగడం విచారకరం. విద్యార్థుల ప్రాణాల విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు.

విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ, సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను వెలికి తీయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని, పాఠశాలల్లో ఉన్న లోపాలను తక్షణమే సరిదిద్దాలని ఆకాష్ నాయక్ సూచించారు. చటాన్‌పల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రీతి మాట్లాడుతూ...సంఘటనపై అంతర్గత విచారణ కొనసాగుతోంది. విద్యార్థి ఆరోగ్యం స్థిరంగా ఉంది. ఈ ఘటనకు గల కారణాలను పూర్తిగా నిర్ధారించిన తరువాత అన్ని నిజా నిజాలను వెల్లడిస్తాము అని స్పష్టం చేశారు.విద్యార్థుల భద్రతపై రాజీ ఉండకూడదు. గురుకుల విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే ఆలయాలు కావాలి, ఆందోళనకు కారణమయ్యే ప్రదేశాలు కాదు, అని ఆకాష్ నాయక్ వ్యాఖ్యానించారు. స్థానికులు, తల్లిదండ్రులు కూడా పాఠశాలల్లో భద్రతా చర్యలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 09:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జెడ్ పి టి సి, ఎంపీటీసీ ఎన్నికలకు ఉదయం 10 గంటలకు ఎన్నికల నోటిఫికేషన్ జెడ్పిటిసి ఆర్వో, మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ పిండిగా జానయ్య, ఎంపీటీసీల ఆర్వోలు కే రవీందర్, బి సత్యం, మనోహర్ బాబులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని, 9 తారీకు నుండి 11 తారీఖు వరకు ప్రభుత్వ సెలవు దినం అయినప్పటికీ రిటర్నింగ్ అధికారికి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి అందజేయాల్సి ఉంటుందని అన్నారు. నామినేషన్ పత్రాలను కార్యాలయంలో అందజేయనున్నట్టు తెలిపారు. నామినేషన్ల పరిశీలన 12వ తేదీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం రోజున రుస్తాపురం, ములకలపల్లి కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీరామ్మూర్తి, బాలు యాదవ్ లు నామినేషన్ దాఖలు చేసినట్టు తెలిపారు.



**ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్.**

తురకపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జడ్పిటిసి, ఎంపీటీసీల ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ నిర్వహించడానికి అధికారులు, పోలీసులు అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలు సూచనలను, సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ వినోద్ రెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, ఎంపీటీసీల అసిస్టెంట్ ఆర్వోలు వై రవీందర్, బి శ్రీనివాస్ రెడ్డి, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతాం

**జయభేరి, హైదరాబాద్ :**

గ్రూప్ 1 నియామకాల్లో అవకతవకలపై రౌండ్ టేబుల్ సమావేశం సోమాజిగూడా ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ గ్రూప్ 1 విషయంలో ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు చాలా కార్యక్రమాలు చేయనున్నాం. 15 తారీఖున డివిజన్ బెంచ్ తీర్పుపై విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంది. అందుకే 15 వరకు కార్యక్రమాలు తీసుకుందామని నిర్ణయించాం. నిన్న విద్యార్థి అమరవీరులకు నివాళులు అర్పించి వారి సాక్షిగా పోరాటం ప్రారంభించాం. ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తిచూపేందుకే రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశాం. గ్రూప్ 1 విషయంలో నోటిఫికేషన్ నాటి నుంచి రిజల్ట్స్ వరకు అడుగడుగునా తప్పులు జరిగాయని అన్నారు. ఆ తప్పులను నేను మండలిలో కూడా ఎత్తి చూపాను. అయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ తప్పులను ఎండగట్టాల్సిన అవసరముంది. ప్రభుత్వం చేసిన తప్పులను ఎండగట్టటంలో మీడియా, సోషల్ మీడియా చాలా సహకరిస్తోంది. వారి ఒత్తిడి కారణంగానైనా ప్రభుత్వం కొంచెమైనా బుద్ధి తెచ్చుకోవాలి. ఇప్పుడు ఇచ్చినటువంటి ఉద్యోగాలు రద్దు చేసి...మళ్లీ రీ ఎగ్జామ్ పెడుతుందని భావిస్తున్నా. రౌండ్ టేబుల్ సమావేశం చేసిన తీర్మానాన్ని గవర్నర్ కు, సీఎంకు పంపిద్దాం. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు. విద్యార్థులకు జాగృతి భరోసా ఉంటుందని హామీ ఇస్తున్నానని అన్నారు.


## గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు



**జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 09:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గురువారం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ స్వరాజ్యం మాట్లాడుతూ గర్భవతులు తీసుకోవలసిన ఆహారము ,జాగ్రత్తలు గురించి వివరించారు. పుట్టిన పిల్లలకు ముర్రుపాలు చాలా ముఖ్యమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, మున్నిసా బేగం ,అంగన్వాడి టీచర్లు నారా భాగ్య, పలుగుల సరిత, తోట భాగ్యలక్ష్మి, మండలంలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

## గంజాయిని పట్టుకున్న పోలీసులు



**జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 09:**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో టాటా ఏస్ వాహనంలో బ్రౌన్ టేపు వేసిన రెండు కవర్లలో సుమారు 1.460 కిలో గంజాయి దొరికిందని ఎస్సై తగ్గియుద్దిన్ తెలిపారు. గురువారం తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో ఆయన వివరాలు తెలుపుతూ విశ్వసనీయ సమాచారం ప్రకారం వాహనంలో అక్రమంగా గంజాయి రవాణా జరుగుతుందని తెలుసుకొని ములకలపల్లి గ్రామ పరిధిలో టాటా ఏస్ వాహనాన్ని తనిఖీ చేయగా గంజాయి దొరికిందని, నిందితులు ఒడిస్సా రాష్ట్రం నుండి రైల్లో కాగేష్ అనే వ్యక్తి నుండి గంజాయిని సేకరించి అమ్ముతున్నారని, అట్టి నిందితులు మడావత్ చరణ్, గుగులోతు తరుణ్, బిలియా నాయక్ తండాకు చెందిన వారిని తెలిపారు. 1.460 కిలోల గంజాయి, టాటా ఏస్ వాహనం, రెండు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకోవడం పట్ల భువనగిరి జోన్ డీసీపీ అక్షాన్స్ యాదవ్, ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్ లు ఎస్ఐ తక్కుద్దీన్ , పోలీసులను అభినందించారు.

## డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ను పరామర్శించిన నాగుర్ల వెంకన్న

**జయభేరి, పరకాల, అక్టోబర్ 09:**

తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ గారి తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య పరమపదించగా వారి నివాసానికి వెళ్లి, పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. శ్రీనివాస్ ను పరామర్శించిన వారిలో నాగుర్తో పాటుగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## అభ్యర్థి వెంట ఇద్దరికే అనుమతి

- ఏర్పాట్లు పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు

**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 09:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగు తుందని అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు వెల్లడించారు. ఇవాళ యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యా లయంలో జడ్పీటీసీ ,ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ వేసే అభ్యర్థి వెంట మరో ఇద్దరికి మాత్రమే నామినేషన్ సెంటర్లోకి అనుమతి ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్లకు సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నామి నేషన్ల ప్రక్రియ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన సందర్శించి నామినేషన్ల స్వీకరణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు,తహసీల్దార్ గణేష్‌నాయక్,ఎంపిడీవో నవీన్ కుమార్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- బొజ్జ హేమంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు
- చెవులో పూలు పెట్టుకుని ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన



**జయభేరి, పరకాల, అక్టోబర్ 09:**

గురువారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో ఎసఎఫఐ నాయకులు చెవిలో పూలతో నిరసన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్ హజరయ్యారు. ఇందులో బాగంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను అన్ని రకాలుగా మోసం చేస్తుందని ఎనిమిది వేయిల కోట్ల పైచిలుకు స్కాలర్షిప్ విడుచెయ్యాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో మౌళిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేయాలని, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నారు లేని యెడల రాబోయే రోజుల్లో ఎసఎఫఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎసఎఫఐ నాయకులు రాహుల్, శివ, జశ్వంత్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలు నిర్వహించే దమ్ములేకనే బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామా

- చల్లా ధర్మారెడ్డి



**జయభేరి, పరకాల, అక్టోబర్ 09:**

స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ములేకనే 42 శాతం రిజర్వేషన్లు అంటూ బడుగు బలహీన వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసంచేస్తున్నదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మాయ మాటలు చెప్పి గతంలో బిసిలను మోసం చేసి గద్దెనెక్కింది ఈ కాంగ్రెస్. ఇప్పుడు కూడా అదే మోసంతో స్థానిక సంస్థ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి.ఈ నోటిఫికేషన్ వల్ల ఇప్పటికే గ్రామాలలో ఆశావాహులు ఖర్చులపాలయ్యారు వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. 420 హామీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొట్లాడాలి, అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలి. ఢిల్లీ వేదికగా జరగాల్సిన పోరాటాన్ని సీఎం రేవంత్ రెడ్డి గల్లీలో చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను అన్ని వర్గాల ప్రజలు గమనిస్తున్నారని, వారి చేతుల్లో ఈ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అన్నారు.

## పిడుగు పాటుకు గాయపడిన వ్యక్తి

- మెరుగన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచన రాజస్వ మండలాధికారి



**జయభేరి, దేవరకొండ :**

పిడుగు పాటుకు గాయపడిన వద్య తండా గ్రామమునకు చెందిన వ్యక్తిని రాజస్వ మండలాధికారి దేవరకొండ , MPDO, దేవరకొండ స్థానిక ఏరియా హాస్పిటల్ నందు పరామర్శించి మెరుగైన చికిత్సను అందించాలని డ్యూటీ డాక్టర్లను సూచించినారు. అభ్యర్థి వెంట ఇద్దరికే అనుమతి ఏర్పాట్లు పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు.

# కాంగ్రెస్ ఫార్ములా వర్కౌటౌవుతుందా

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 9:**



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇక్కడ త్రిముఖ పోరు ఉన్నప్పటికీ.. ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉండనుంది. బీఆర్ఎస్ మాగంటి సునీతను అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీకి దిగే అవకాశం ఉంది. మజ్లిస్ కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వనుండటంతో.. ముస్లింయాదవ్ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు కలిసివచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దశల్లో జరగనుండగా.. అదే సమయంలో జూబ్లీహిల్స్ బైపోల్ కూడా జరగనుంది. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా.. నవంబర్ 14న కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించి, విజేతను నిర్ణయిస్తారు.కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ రంగంలోకి దిగడం ఖాయం కావడంతో.. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో త్రిముఖ పోరు ఉండే అవకాశం ఉంది. కానీ ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉండనుంది. బీఆర్ఎస్ ఇప్పటికే తమ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను ప్రకటించింది. అనారోగ్యంతో మరణించిన మాగంటి గోపీనాథ్ భార్యకే టికెట్ ఇవ్వడంతో సానుభూతి తమకు కలిసి వస్తుందని బీఆర్ఎస్ అంచనా వేస్తోంది. బస్తీల్లో మాగంటికి ఉన్న పట్టు తమకు కలిసొస్తుందని భావిస్తోంది.మరోవైపు అధికార కాంగ్రెస్ మాత్రం తమ అభ్యర్థిని ప్రకటించలేదు. కానీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌గా ఉన్న నవీన్ యాదవ్‌కు ఆ పార్టీ టికెట్ దాదాపుగా ఖాయమైందనే ప్రచారం జరుగుతోంది. తాను పోటీలో లేనని బొంతు రామ్మోహన్ చెప్పడంతో.. నవీన్ యాదవ్‌కు లైన్ క్లియర్ అయ్యిందనే భావన వ్యక్తమవుతోంది. మరోవైపు మజ్లిస్ పార్టీ సైతం జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేయకుండా.. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుందని సమాచారం. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ముస్లింలు పెద్ద సంఖ్యలో ఉన్నారు కాబట్టి.. మజ్లిస్ మద్దతునివ్వడం కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చే అవకాశం ఉంది.సాధారణంగా ఎవరైనా ఎమ్మెల్యే లేదా ఎంపీ మరణిస్తే.. ఆ కుటుంబానికి చెందిన వ్యక్తి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అనే సంప్రదాయం గతంలో ఉండేది. కానీ కేసీఆర్ హయాంలో పరిస్థితి మారింది. అధికార పార్టీ ఉపఎన్నికల్లో గెలవడం అనే కొత్త ట్రెండ్ మొదలైంది. గతంలో జరిగిన పాలేరు ఉపఎన్నికలో గులాబీ పార్టీ గెలవగా.. ఇటీవల జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిచింది.ఈ సెంటిమెంట్‌తోపాటు మరో ఫ్యాక్టర్ కూడా కాంగ్రెస్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. బిహార్‌లో ఆర్జేడీకి బలమైన MY ఓటు బ్యాంక్ ఉంది. లాలుప్రసాద్ యాదవ్ సొంత సామాజికవర్గమైన యాదవులతోపాటు ముస్లింలు కూడా గంపగుత్తగా ఆర్జేడీకి ఓటేస్తుంటారు. ఈ ఓటు బ్యాంకు కారణంగా చాలా కాలంపాటు లాలు ఫ్యామిలీ బిహార్ రాజకీయాల్లో చక్రం తిప్పింది. అయితే మరోవైపు ఇతర ఓటు బ్యాంక్ కన్సాలిడేట్ కావడం, ముఖ్యంగా హిందూ ఓటు బ్యాంక్ ఎన్డీయే కూటమి వైపు మళ్లడంతో బిహార్లో ఆర్జేడీకాంగ్రెస్ కూటమికి గెలుపు కష్టంగా మారుతోంది. కానీ 30 శాతానికిపైగా బలమైన ఓటు బ్యాంకు మాత్రం ఇప్పటికీ ఆర్జేడీకి వైపు బలంగా ఉంటోంది.నవీన్ యాదవ్‌కు టికెట్ దక్కితే.. ఇదే స్ట్రాటజీని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని చెప్పొచ్చు. నవీన్ యాదవ్ 2014లో మజ్లిస్ తరఫున పోటీ చేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రెండో స్థానంలో నిలిచారు. ఆ ఎన్నికల్లో 42 వేల ఓట్లు సాధించిన ఆయన కాంగ్రెస్ అభ్యర్థిని మూడో స్థానానికి నెట్టారు. ముస్లింలు, యాదవుల ఓట్లు కన్సాలిడేట్ అవ్వడంతో ఆయన మాగంటికి గట్టి పోటీని ఇవ్వగలిగారు. 2018లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఆయనకు 18 వేలకుపైగా ఓట్లు పడ్డాయి. ఈ ప్రాంతంలో నవీన్ యాదవ్‌కు ఉన్న పట్టు ఏంటో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.ఉపఎన్నిక విషయానికి వస్తే.. అధికార పక్షం అండదండలు, ముస్లింయాదవ ఓటు బ్యాంక్ మద్దతు ఉండటం లాంటి అంశాలు నవీన్ యాదవ్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. బీసీ అభ్యర్థికి టికెట్ ఇస్తే.. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీ ఓటర్లను తమ వైపు మొగ్గుతారని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. నవీన్ యాదవ్ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు దగ్గరి బంధువు. తలసాని సోదరుడి కుమార్తెనే నవీన్ యాదవ్‌కు ఇచ్చి వివాహం చేశారు. దీంతో తలసాని బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి సహకరిస్తారా లేదా అల్లుడి కోసం సైలెంట్‌గా ఉంటారా అనేది కూడా కీలకం కానుంది.MY ఫ్యాక్టర్ వల్ల జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు ఉన్నాయనేది విశ్లేషకుల అంచనా. నియోజకవర్గంలో మాగంటి కుటుంబం పట్ల సానుభూతి బలంగా ఉండటం, ప్రభుత్వం పట్ల ప్రజల్లో అసంతృప్తి తీవ్రంగా ఉంటే మాత్రం గులాబీ పార్టీ తన స్థానాన్ని నిలబెట్టుకోవచ్చు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో BRS పార్టీని గెలిపించాలి

- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారు

**జయభేరి, దేవరకొండ :**




రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ....స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించాలి అని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపు నిచ్చారు.ఆరు గ్యారంటీలు, 420 హామీలు అని అన్ని వర్గాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారు అని ఆయన తెలిపారు. రైతు బోనస్ బోగస్ చేశారు, 1300 కోట్లు పెండింగ్ లో పెట్టారు. నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అన్న మాట నీటి మూటలేయ్యాయి అని ఆయన తెలిపారు.పింఛన్లు పెంచడం దేవుడెరుగు, ఉన్న పింఛనల్లో కోత విధించారు అని ఆయన తెలిపారు.అభయ హస్తం మేనిఫెస్టోలో మహాలక్ష్మి పేరిట ఇచ్చిన గ్యారెంటీలోని మొదటి హామీ ప్రతి మహిళకు నెలకు రూ.2500 గురించి ప్రస్తావన లేదు అని ఆయన అన్నారు.చివరి గ్యారెంటీ చేయూతలో చెప్పిన రూ.4000 పింఛన్ గురించి ఒక్క మాట లేదు.ఇగ 420 హామీలకు దిక్కే లేదు అని అన్నారు.పరిపాలన గాలికి వదిలి, ప్రతీకార చర్యలకు ప్రభుత్వం దిగింది అని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో డిజిటల్ హైవేలు

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 9:**




తెలంగాణలో రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్రానుంది. ఢిల్లీగురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వేలో విజయవంతమైన ఈ టెక్నాలజీని నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా రాష్ట్రంలోనూ అమలు చేయనుంది. ఇది ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి, ప్రమాదాల నివారణకు కీలకం కానుంది.తెలంగాణలో రోడ్డు భద్రతను పెంపొందించే లక్ష్యంతో నూతనంగా నిర్మించబోయే పలు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అందుబాటులోకి రానుంది. ఢిల్లీగురుగ్రామ్‌లను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేపై ఈ అధునాతన టెక్నాలజీ విజయవంతం కావడంతో రాష్ట్రంలోనూ దీన్ని అమలు చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సన్నాహాలు చేస్తోంది. ఈ అత్యాధునిక వ్యవస్థ ముఖ్యంగా జాతీయ రహదారుల పర్యవేక్షణ, ప్రమాదాల తక్షణ గుర్తింపునకు కీలకంగా మారనుంది. ఈ రహదారులను డిజిటల్ హైవేలుగా పిలుస్తారు. వీటిని రాష్ట్ర కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించి, పోలీసు, రవాణా శాఖలతో పూర్తి సమన్వయంతో పర్యవేక్షించనున్నారు. హైదరాబాద్‌విజయవాడ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉండగా.. దీన్ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియాసన్నాహాలు చేస్తోంది. కన్సల్టెన్సీ డీపీఆర్ సమర్పించడంతో త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నారు. ఈ విస్తరణ పూర్తయిన తర్వాత ఇక్కడ ATMS అందుబాటులోకి వస్తుంది.ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం, దక్షిణభాగం మొత్తం AI టెక్నాలజీ పర్యవేక్షణలో ఉండనుంది. ఇప్పటికే ఉత్తరభాగానికి టెండర్లు పిలవగా.. నాలుగు నుంచి ఆరు వరుసలుగా మార్చేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి. NH44 పరిధిలోని నాగ్‌పూర్‌హైదరాబాద్‌బెంగళూరు మార్గంతో పాటు ఖమ్మందేవరపల్లి రహదారిలోనూ ఈ టెక్నాలజీని అమలు చేయడానికి నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా సిద్ధమవుతోంది.నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా, మోర్త్ వర్గాలు భవిష్యత్తులో మంజూరు చేసే అన్ని కొత్త జాతీయ రహదారుల్లో ఇదే సాంకేతికతను ఉపయోగిస్తామని స్పష్టం చేశాయి.ఏటీఎంఎస్ వ్యవస్థలో భాగంగా డిజిటల్ హైవేలపై 360 డిగ్రీల కోణంలో పనిచేసే అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. కృత్రిమ మేధ సాయంతో ఈ కెమెరాలు నిరంతర నిఘా ఉంచుతాయి. సీటుబెల్ట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, పరిమితికి మించి వేగం వంటి ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘన వివరాలు ఏఐ ద్వారా తక్షణమే రికార్డు అవుతాయి. ఈ సమాచారం కమాండ్ కంట్రోల్ కేంద్రానికి చేరగానే నిబంధనలు ఉల్లంఘించిన వారికి వెంటనే జరిమానా విధిస్తారు.ఇవే కాక, ట్రాఫిక్ పర్యవేక్షణ, వాహన వేగం ట్రాకింగ్‌తో పాటు, రోడ్ల పక్కన ఏర్పాటు చేసే సందేశ సైన్‌బోర్డుల ద్వారా ప్రమాద వివరాలు, పొగమంచు, జంతువుల సంచారం వంటి అత్యవసర సమాచారాన్ని కూడా కృత్రిమ మేధ ఎప్పటికప్పుడు అందిస్తుంది. ఈ సమగ్ర వ్యవస్థ ద్వారా జాతీయ రహదారులపై సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు.



## తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ప్రభంజనం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు ఎస్.శివాని,ఆర్.సుమలత, పూజ, శ్రావణి, ప్రతిష్ట, సౌజన్య. ఈనెల ఏడవ తేదీ నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో నిర్వహించిన ఇంటర్ కాలేజియట్ టోర్నమెంట్ యోగా పోటీలో పాల్గొని ఈ ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం. హరిప్రియ పీడీ మహేశ్వరి, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. అలాగే ఎస్. శివాని, ఆర్. సుమలత, ఆర్ సౌజన్య. సౌత్ జోన్ నేషనల్స్ యోగ లో కూడా సెలెక్ట్ కావటం జరిగినదని ప్రిన్సిపల్ డాక్టర్. ఎం. హరిప్రియ, పీడీ మహేశ్వరి తెలిపారు.

## ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలంలోని ధర్మ తండకు చెందిన మూడవత్ శిరీష, మూడవత్ మేఘన అనే విద్యర్థినులు MBBS సీట్ సాధించిన సందర్భంగా వారిద్దరినీ అభినందించి ఉన్నతమైన చదువుల కోసం ఆర్థికంగా ఇద్దరికి చెరో ఇరువై వేల 20,000/రూపాయలను సహాయం చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్. ఈ కార్యక్రమంలో వారితో పాటు దేవరకొండ మాజీ వైస్ ఎంపీపీ సుభాష్ గౌడ్ BRS పార్టీ నాయకులు నేనావత్ రమేష్ నాయక్ BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అడిషనల్ కలెక్టర్ నల్లగొండ రాజస్వ మండలాధికారి సమావేశం

**జయభేరి, దేవరకొండ :**

స్థానిక ఎన్నికలలో భాగముగా రాజస్వ మండలాధికారి దేవరకొండ కార్యాలయము నందు అడిషనల్ కలెక్టర్ నల్లగొండ స్థానిక ఎన్నికల విషయము గురించి చర్చించి తగు సూచనలు జారీ చేసినారు ఇట్టి సమావేశములో రాజస్వ మండలాధికారి దేవరకొండ, DLPO, MPDO దేవరకొండ తదితరులు పాల్గొన్నారు.



# దర్శక ధీరుడి మనసులో ఏముందో?!

'బాహుబలి' ఫ్రాంచైజీతో పాన్ ఇండియా కల్చర్‌కు తెర లేపారు విఖ్యాత దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి. ఈ కల్చర్ పుణ్యమా అనీ.. ఏ భాషవారు సినిమా తీసినా.. అన్ని భాషలకూ కనెక్టయ్యేలా టైటిల్స్ పెట్టుకుంటున్నారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి ఓ భారీ పాన్ ఇండియా సినిమాను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు కూడా 'వారణాసి' అనే టైటిల్‌ని అనుకుంటున్నట్టు తెలుస్తున్నది. 'వారణాసి' అనేది దేశంలోని ప్రతి భాషకూ కనెక్టయ్యే టైటిల్. పైగా వారణాసి చుట్టూనే ఈ సినిమా కథ తిరుగుతుందట. అందుకే.. హైదరాబాద్‌లో భారీ వారణాసి సెట్ కూడా నిర్మిస్తున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలన్నీ దాదాపుగా అక్కడే తీస్తారని తెలుస్తున్నది. కథానుగుణంగా కూడా 'వారణాసి' టైటిల్ యాప్ట్‌గా ఉంటుందని రాజమౌళి భావిస్తున్నారట. అయితే.. ఈ సినిమాను రాజమౌళి గ్లోబల్ రేంజ్‌లో రూపొందిస్తున్నారనేది మరో టాక్. హాలీవుడ్ నటులు, టెక్నీషియన్స్ ఇందులో భాగం కావడానికి కారణం అదేనట. ప్రపంచప్రఖ్యాత చిత్ర నిర్మాణ సంస్థ వార్నర్ బ్రదర్స్‌తో రాజమౌళి కొలాబరేట్ అయినట్టు కూడా వార్తలొచ్చాయి. 'అవతార్ 3' ప్రమోషన్స్‌లో భాగంగా డిసెంబర్‌లో ఇండియా రానున్న హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామరూన్ చేతుల మీదుగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయించాలనే ప్లాన్‌లో ఆంతర్యం కూడా అదే అని వినికిడి. మరి ఆ కోణంలో ఆలోచిస్తే.. 'వారణాసి' టైటిల్ సరికాదని, అప్పుడు 'ఆర్ఆర్ఆర్' లాగా కథకు కలిసొచ్చేలా టైటిల్ పెడితే కరెక్ట్ అని కొందరు అంటున్నారు. నవంబర్ 16న హైదరాబాద్‌లో ఓ భారీ ఈవెంట్‌ని నిర్వహించనున్నట్టు తెలిసింది. ఆ ఈవెంట్‌లోనే ఫస్ట్‌లుక్‌తోపాటు టైటిల్ కూడా రివీల్ చేస్తారట.

# 'వార్ 2' ఫ్లాప్‌తో ఎన్టీఆర్ హిందీ కెరీర్ ముగిసింది?



మ్యాన్ ఆఫ్ మాసెస్, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి 'వార్ 2' అనే చిత్రంతో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. యష్ రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో హృతిక్ రోషన్, కియారా అద్వానీ ప్రధాన పాత్రల్లో నటించగా, అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఆగస్టు 14న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.350 కోట్లకు పైగా వసూళ్లు సాధించినప్పటికీ, విమర్శకుల నుండి మిశ్రమ స్పందనను అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమా ఓటీటీ వేదికగా నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది ఇదే సమయంలో బాలీవుడ్ యాక్టర్‌కమ్‌క్రిటిక్ కమల్ ఆర్. ఖాన్ (KRK) చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. వివాదాస్పద ట్వీట్లకు కేరాఫ్ అడ్రెస్‌గా మారిన కమల్ ఆర్ ఖాన్ ఈసారి కూడా కాస్త కాంట్రవర్షియల్ కామెంట్స్ చేశాడు. "ఒక ఫ్లాప్ సినిమా చాలా విషయాలను మార్చగలదు. 'వార్ 2' ఫెయిల్యూర్ తర్వాత యష్ రాజ్ ఫిలిమ్స్ హృతిక్ రోషన్‌తో 'క్రిష్ 4' చేయకూడదని నిర్ణయించింది. డైరెక్టర్ అయాన్ ముఖర్జీని 'ధూమ్ 4' నుంచి తీసేశారు. హృతిక్ ఇకపై యష్ రాజ్ బ్యానర్‌తో పని చేయడు. జూనియర్ ఎన్టీఆర్‌తో ఉన్న ప్రాజెక్ట్‌ను కూడా రద్దు చేశారు. కియారా అద్వానీ కెరీర్ కూడా డ్యామేజ్ అయింది. ఎన్టీఆర్ హిందీ కెరీర్ ఇక్కడితో ముగిసిపోయింది " అని KRK ఎక్స్ (ట్విట్టర్) లో పోస్ట్ చేశాడు. అతడి ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఎన్టీఆర్ అభిమానులు తీవ్రంగా స్పందిస్తున్నారు. కమల్ ఆర్ ఖాన్ వ్యాఖ్యలపై నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. " వార్ 2' సినిమా అంచనాలకు తగ్గట్లుగా ఆడకపోయినా, ఇది ఫ్లాప్ కాదు. రూ.350 కోట్లకుపైగా వసూళ్లు సాధించింది. ఎన్టీఆర్ ప్రెజెన్స్ సినిమాకు భారీ హైప్ తెచ్చింది" అంటూ ఫ్యాన్స్ స్పందిస్తున్నారు. మరి కొందరు "కమల్ ఖాన్ కి ఇది అటెన్షన్ గేమ్ మాత్రమే. సౌత్ హీరోల సక్సెస్ చూడలేకపోతున్నాడు" అని కామెంట్ చేస్తున్నారు. ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో 'వార్ 2' స్ట్రీమింగ్ అవుతోంది. హృతిక్‌ఎన్టీఆర్ మధ్య యాక్షన్ సీన్స్, స్పై థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌కి మంచి క్రేజ్ కనిపిస్తోంది.

# దుమ్మురేపిన అందాల భామ




సినీ సెలబ్రెటీలు సినిమాలతో పాటు సోషల్ మీడియా ద్వారా కూడా అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటారు. ముఖ్యంగా హీరోయిన్స్.. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. హీరోలు ఎక్స్(ట్విట్టర్)లో బిజీగా ఉంటే.. హీరోయిన్స్ మాత్రం ఇన్‌స్టాగ్రామ్‌ను ఉతికి ఆరేస్తున్నారు. ఓ రేంజ్‌లో ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తున్నారు.
చాలా మంది ముద్దుగుమ్మలు సినిమాలతో కంటే సోషల్ మీడియాలో ఎక్కువగా యాక్టివ్ గా ఉంటుంది అభిమానులను ఆకట్టుకుంటూ మెప్పిస్తున్నారు. సినిమాల్లో కంటే నెట్టింట తమ అందాలతో రచ్చ చేస్తున్నారు ముద్దుగుమ్మలు. యంగ్ హీరోయిన్స్‌తో పాటు సీనియర్ హీరోయిన్స్ కూడా తమ అందాలతో సోషల్ మీడియాలో కవ్విస్తున్నారు. తాజాగా కొంతమంది వయ్యారి భామలు షేర్ చేసిన ఫోటోలు, వీడియోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. బాలీవుడ్ భామ కరీనా కపూర్ క్రేజీ ఫోటోలు షేర్ చేసింది. అలాగే శోభిత కూడా తన గ్లామరస్ ఫొటోలతో మెప్పిస్తుంది. ప్రియ వారియర్ షేర్ చేసిన ఫోటోలు అదరగోట్టాయి.. మరికొంతమంది భామలు కూడా సోషల్ మీడియాలో ఫోటోలు పంచుకున్నారు ఆ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.



# వయ్యారాలతో కవ్విస్తున్న అనన్య నాగళ్ల

సినిమాలపై ఇంట్రెస్ట్ తో సాఫ్ట్‌వేర్ జాబ్ మానేసింది అందాల భామ అనన్య నాగళ్ల. షార్ట్ ఫిల్మ్స్ తో మరో కొత్త జీవితం ప్రారంభించింది. ఆ తర్వాత ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు. ఇప్పుడు వరుసగా సినిమాలు చేస్తూ అనతికాలంలోనే తెలుగు నాట క్రేజీ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఓవైపు హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే, మరోవైపు సహాయనటిగా ఇతర హీరోల సి చిత్రాల్లోనూ మెప్పిస్తోందీ ఈ చిన్నది. షాదీ అనే షార్ట్ ఫిల్మ్ లో నటించినందుకు ఆమెకు ఉత్తమ నటిగా సైమా అవార్డ్ అందుకుంది. ఆ తర్వాత ప్రియదర్శితో కలిసి మల్లేశం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. పవన్ కల్యాణ్ వకీల్ సాబ్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత మ్యాస్ట్రో, ఊర్వశివో రాక్షసివో, శాకుంతం, మళ్లీ పెళ్లి, పొట్టేల్, తంత్ర తదితర సినిమాలతో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. ఇటీవల అనన్య నటించిన శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ సినిమా కూడా సూపర్ హిట్ గా నిలిచింది. ఇందులో ఆమె పోషించిన పాత్రకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే అనన్య తాజాగా కొన్ని ఫోటోలను పంచుకుంది. చీరకట్టులో అదరగొట్టింది అనన్య నాగళ్ళ. రంగుల చీరలో మతిపోగొట్టింది అనన్య నాగళ్ల. ఈ ఫోటోలకు కుర్రాళ్లు ఫిదా అవుతున్నారు.

# మిత్ర మండలి' థియేటర్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరిని నవ్విస్తుంది హీరోయిన్ నిహారిక



ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం జంటగా విజయేందర్ దర్శకుడిగా బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో కళ్యాణ్ మంథిన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీ అక్టోబర్ 16న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో హీరోయిన్ నిహారిక ఎన్ ఎం మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన సంగతులివే..

**'మిత్ర మండలి' కథను ముందుగా విన్నారా? 'పెరుసు' కథని ముందుగా విన్నారా? మీ మొదటి చిత్రం ఏది?**

నేను ముందుగా ఈ 'మిత్ర మండలి' కథనే విన్నాను. కానీ 'పెరుసు' తమిళ చిత్రం ముందుగా రిలీజ్ అయింది. 'మిత్ర మండలి'లో ఉండే భారీ క్యాస్టింగ్ వల్ల అందరి డేట్స్ అడ్జస్ట్ అవ్వడానికి చాలా టైం పట్టింది. మొత్తానికి అక్టోబర్ 16న మా చిత్రం ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.

'మిత్ర మండలి'లో మీ పాత్ర ఎలా ఉంటుంది?

'మిత్ర మండలి' చిత్రంలో నేను ఓ సాఫ్ట్ పాత్రను పోషించాను. ఇందులో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఇన్‌ఫ్లూయెన్సర్‌గా నాకు చాలా కంఫర్ట్ ఉంటుంది. సినిమాల్లో నటించడం చాలా కొత్తగా, ఆనందంగా ఉంది.

**ప్రియదర్శితో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?**

ప్రియదర్శి చాలా మంచి వ్యక్తి. అద్భుతమైన నటుడు. 'మిత్ర మండలి' షూటింగ్‌లో ఉండగానే ప్రియదర్శి నటించిన 'కోర్ట్' చిత్రం పెద్ద హిట్ అయింది. ప్రియదర్శి ఎంత సక్సెస్ అయినా కూడా ఒదిగి ఉంటారు.

**భవిష్యత్తులో ఎలాంటి పాత్రలను చేయాలని అనుకుంటున్నారు?**

నాకు అన్ని కూడా కామెడీ బేస్డ్ చిత్రాలే వస్తున్నాయి. అందుకే డిఫరెంట్ సబ్జెక్ట్‌లను ఎంచుకోవాలని చూస్తున్నాను. కామెడీ ప్రధాన చిత్రాలే అంటే నేను నా ఇన్‌స్టాగ్రాంలో రీల్స్ చేసుకుంటాను కదా (నవ్వుతూ).

**విజయం వచ్చినప్పుడు సంతోషించినట్టే.. పరాజయాలకు కృంగిపోతారా?**

నేను పరాజయాలకు ఇట్టే కృంగిపోతాను.. ఫెయిల్యూర్స్ వస్తే చాలా బాధపడతాను. అయితే వెంటనే దాన్నుంచి బయటకు వచ్చేస్తాను.

**తెలుగు ఇండస్ట్రీలో వర్క్ చేశారు. టాలీవుడ్ గురించి మీకు ఏర్పడిన అభిప్రాయం ఏంటి? ఎలాంటి చిత్రాల్ని ముమ్మందు చేయాలని అనుకుంటున్నారు?**

ఇండస్ట్రీలో ఒక్కొక్కరికి ఒక్కో రకమైన అనుభవం ఎదురవుతుంది. బయట ప్రపంచంలో ఇండస్ట్రీ గురించి మాత్రం రకరకాలుగా మాట్లాడుకుంటూ ఉంటారు. మన హద్దుల్లో మనం ఉంటే ఏమీ కాదు. తెరపై నన్ను మా ఫ్యామిలీ హాయిగా చూసుకునేలా ఉండాలి. నా సీన్ వస్తుంటే వాళ్లు కళ్లు మూసుకునేలా ఉండకూడదు.

**'మిత్ర మండలి' చిత్రం ఎలా ఉంటుంది? ఈ మూవీ నుంచి ఆడియెన్స్ ఏం ఆశించి థియేటర్‌కు రావాలి?**

'మిత్ర మండలి' చిత్రంలో కథ, కథనం చాలా కొత్తగా ఉంటుంది. అందరినీ నవ్వించేలా మా చిత్రం ఉంటుంది. థియేటర్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరినీ హాయిగా నవ్వించేస్తుంది.

**'మిత్ర మండలి' దర్శక, నిర్మాతల గురించి చెప్పండి?**

తెలుగు చిత్ర సీమ నన్ను ఎంతో సాదరంగా ఆహ్వానించింది. దర్శక, నిర్మాతలు నన్ను సొంత ఫ్యామిలీలా చూసుకున్నారు. టాలీవుడ్‌లో దొరికినంత ప్రేమ, కంఫర్ట్ నాకు ఇంకెక్కడా దొరకలేదు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**